గ్రూప్-4 అభ్యర్థులకు జేఎన్‌టీయూ షాక్

- రెండేళ్లదాకా వేరే ఉద్యోగాల దరఖాస్తుకు వీల్లేదన్న అధికారులు
- ఇతర శాఖల్లో లేని నిబంధనలు ఇక్కడ ఎలా! అంటున్న అభ్యర్థులు
- వర్సిటీలో మొత్తం 74 పోస్టులకు రిపోర్టు చేసింది 34 మందే..
- అంకిత భావంతో పనిచేయాలని సూచించిన ఇన్‌చార్జి వీసీ

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): టీజీపీఎస్సీ గ్రూప్- 4 ద్వారా ఎంపికై జేఎన్‌టీయూకు వచ్చిన ఉద్యోగులకు అధికారులు షాక్ ఇచ్చారు. యూనివర్సిటీ నిబంధనల ప్రకారం ఒకసారి జాయినింగ్ రిపోర్టు ఇచ్చిన అభ్యర్థులు మరో రెండేళ్ల వరకు ఏ ఇతర ఉద్యోగాలకు దరఖాస్తు చేసేందుకు వీల్లేదని స్పష్టం చేశారు. జాయినింగ్ రిపోర్టు ఇచ్చే సందర్భంగా అభ్యర్థుల నుంచి తీసుకునే డిక్లరేషన్‌లో 12వ పాయింట్‌గా అధికారులు ఈ నిబంధనను పొందుపరిచారు. ఈ నిబంధనతో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి ఉద్యోగ పరీక్షలకు హాజరు కావాలనుకుంటున్న అభ్యర్థుల ఆశలపై నీళ్లు చల్లినట్టయింది. దీంతో జాయినింగ్ రిపోర్టు ఇచ్చేందుకు యూనివర్సిటీకి వచ్చిన అభ్యర్థుల్లో సగానికి పైగా అభ్యర్థులు మరోమారు ఆలోచించుకొని వస్తామంటూ వెనుదిరిగారు. ఉద్యోగ నోటిఫికేషన్‌లో ఈ తరహా నిబంధనలు ఏవీ లేవని, ఒకవేళ ముందుగా తెలిసి ఉంటే జేఎన్‌టీయూను ఎంచుకునే వాళ్లం కాదని పలువురు అభ్యర్థులు వాపోయారు.


గ్రూప్-4 అభ్యర్థులకు దిశానిర్దేశం చేస్తున్న వీసీ, రెక్టార్, రిజిస్ట్రార్

జేఎన్‌టీయూ అంటే హైదరాబాదే అనుకున్నం..

అలాగే, జేఎన్‌టీయూలో పోస్టింగ్ అంటే.. హైదరాబాద్‌లో అనుకున్నామని, వర్సిటీకి అనుబంధంగా ఉన్న కాలేజీలకు అప్షన్లు ఇవ్వమని అడిగేదాకా జిల్లాలకు పంపుతారని తెలియదని మరికొందరు అభ్యర్థులు గందరగోళానికి గురయ్యారు. మొత్తం 74 పోస్టుల్లో 40 పోస్టులు మాత్రమే హైదరాబాద్‌లో అని, మిగిలిన 34 పోస్టులు సుల్తాన్‌పూర్, మంథని, జగిత్యాల కాలేజీలో ఉన్నట్టు వర్సిటీ అధికారులు అభ్యర్థులకు తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ల రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి టీజీపీఎస్సీ రూల్స్, జేఎన్‌టీయూ నిబంధనలు వేర్వేరుగా ఉండడంతో అభ్యర్థులు గందరగోళానికి గురయ్యారు. వర్సిటీ అధికారులు చెప్పిన కొత్త నిబంధనలపై టీఎస్‌పీఎస్సీ అధికారులతో మాట్లాడతామని, ప్రభుత్వ శాఖల్లో మాదిరిగానే వర్సిటీ నిబంధనలను సవరించాలని కోరతామని పేర్కొన్నారు. జేఎన్‌టీయూలో మొత్తం 74 జూనియర్ అసిస్టెంట్ పోస్టులను నోటిఫికేషన్‌లో పేర్కొనగా, మంగళవారం వరకు కేవలం 34మందే జాయినింగ్ రిపోర్టు ఇచ్చినట్టు తెలిసింది.

అంకితభావంతో పనిచేయండి

జేఎన్‌టీయూలో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు అంకితభావంతో పనిచేయాలని వర్సిటీ ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ బాలకిష్టారెడ్డి సూచించారు. గ్రూప్4 ద్వారా ఎంపికై యూనివర్సిటీలో ఉద్యోగాలు దక్కించుకున్న అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మీతో పాటు నేను కూడా యూనివర్సిటీకి కొత్తగా వచ్చానని, ఎంతో కాలంగా పనిచేస్తున్న సీనియర్ అధికారులు మీకు మార్గనిర్ధేశం చేస్తారని చెప్పారు. ఉన్నతాధికారులు సూచనల మేరకు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. సర్వీసు నిబంధనల ప్రకారం మీకు పదోన్నతులు లభిస్తాయని, ప్రతియేటా అప్రయిజల్ రిపోర్టు ద్వారా మీ పనితీరును సమీక్షిస్తామని చెప్పారు. గ్రూప్ - 4 అభ్యర్థులకు కౌన్సెలింగ్ కార్యక్రమంలో వీసీతో పాటు రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. - ఇన్‌చార్జి వీసీ

మీకోసం..

అంగన్‌వాడీ కేంద్రాల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ముప్పై నెలల నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించవచ్చు. సమయ వేళలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు. ప్రతిరోజూ ఒక కోడిగుడ్డు, పప్పుతో కూడిన అన్నం, ఆకుకూర పప్పు, సాంబారు, వెజిటెబుల్ కర్రీ ఉంటాయి. ఆదివారం సెలవు కావడంతో బుధవారం రెండు కోడిగుడ్లు ఉంటాయి. గర్భిణి, బాలింతలకు పాలు, గుడ్డు, అన్నం పెడతారు. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ప్రకారం ఆట పాటలతో కూడిన ప్రీ ఎడ్యుకేషన్ ఉంటుంది. కార్పొరేటర్, ప్రైవేటు ప్లే స్కూల్స్‌కు దీటుగా విద్యాబోధన చేస్తున్నామని పలువురు అంగన్‌వాడీ టీచర్లు చెబుతున్నారు.

హైదర్‌నగర్ సెక్టార్..

సూపర్ వైజర్ ఎల్. మాధవి - 9959632005
దీనబంధు కాలనీ -1, అంగన్‌వాడీ టీచర్- లేరు.
దీనబంధుకాలనీ -2, అంగన్‌వాడీ టీచర్- దస్తగిరి - 9966666564
హైదర్‌నగర్, అంగన్‌వాడీ టీచర్, యల్లమ్మ - 9014233266
జగద్గిరిగుట్ట, అంగన్‌వాడీ టీచర్, శైలజ - 7013801189
జన్మభూమి నగర్, అంగన్‌వాడీ టీచర్, నాగమణి - 9502596366
మహంకాళినగర్, అంగన్‌వాడీ టీచర్, రమాదేవి - 6303897381
పాపిరెడ్డి నగర్, అంగన్‌వాడీ టీచర్, శకుంతల - 7330844671
పాపిరెడ్డి నగర్-2, అంగన్‌వాడీ టీచర్, రజని - 8008385801
రామకృష్ణ నగర్, అంగన్‌వాడీ టీచర్, విద్యారాణి - 8341018109
రిక్షాపుల్లార్ కాలనీ-1, అంగన్‌వాడీ టీచర్, లేరు
రిక్షాపుల్లార్ కాలనీ-2, అంగన్‌వాడీ టీచర్, రేణుక - 9000772297
శ్రీరాంనగర్, అంగన్‌వాడీ టీచర్, ఎస్. అరుణ - 7396368677
శంషీగూడ హడ్కో-1, అంగన్‌వాడీ టీచర్, లేరు
శంషీగూడ విలేజ్-1, అంగన్‌వాడీ టీచర్, శ్వేత - 9966771726
శంషీగూడ విలేజ్-2, అంగన్‌వాడీ టీచర్, అరుణ - 9000079923
సిక్కుల బస్తీ, అంగన్‌వాడీ టీచర్, పూనం - 9182968354
బాగ్ అమీర్, అంగన్‌వాడీ టీచర్, భాగ్యలక్ష్మి - 9666649215
వెంకటేశ్వర నగర్-1, అంగన్‌వాడీ టీచర్, రాధిక - 9603540987
వెంకటేశ్వర నగర్-2, అంగన్‌వాడీ టీచర్, ప్రేమలత - 9542464702
ఎల్లమ్మబండ-1, అంగన్‌వాడీ టీచర్, కె.రజిత - 9666667249
ఎల్లమ్మబండ-2, అంగన్‌వాడీ టీచర్, ఏఎస్ రమాదేవి - 9347716622
ఎల్లమ్మబండ-3, అంగన్‌వాడీ టీచర్, సంధ్యారాణి - 9866319771
ఎల్లమ్మబండ-4, అంగన్‌వాడీ టీచర్, ఎస్. రజిత - 9390626306

మూసాపేట్ సెక్టార్-

సూపర్ వైజర్, జ్యోతి - 9700020242
ఏవీబీ పురం, అంగన్‌వాడీ టీచర్, అనిత - 9177063557
భరత్‌నగర్- అంగన్‌వాడీ టీచర్, సంకూర్ సంధ్య - 9392486408
చిత్తారమ్మ నగర్, అంగన్‌శాడీ టీచర్, సావిత్రి - 9182978729
దయార్‌గూడ-1, అంగన్‌వాడీ టీచర్, వి. పద్మ - 8919445354
దయార్‌గూడ-2, అంగన్‌వాడీ టీచర్, కె. చందన - 9247943671
హబీబ్ నగర్-1, అంగన్‌వాడీ టీచర్, ఎస్కే జైతూన్ - 9177840723
హబీబ్ నగర్-2, అంగన్‌వాడీ టీచర్, షేబారాణి - 9581262603
హనుమాన్ నగర్, అంగన్‌వాడీ టీచర్, అరుణజ్యోతి - 9703336167
హరిజనవాడ, అంగన్‌వాడీ టీచర్, కవిత - 9705357778
వడ్డెర బస్తీ-1, అంగన్‌వాడీ టీచర్, పుష్పలత - 9652878115
వడ్డెర బస్తీ-2, అంగన్‌వాడీ టీచర్, మజుల - 9177459025
వడ్డెర బస్తీ-3, అంగన్‌వాడీ టీచర్, శశికల - 9640464083
జనతానగర్-4, అంగన్‌వాడీ టీచర్, వాజిదా బేగం - 8885849985
కొమ్మానిగడ్డ- అంగన్‌వాడీ టీచర్, కవిత - 9032441981
ప్రగతినగర్-1, అంగన్‌వాడీ టీచర్, సునిత - 9133838836
ప్రగతినగర్-2, అంగన్‌వాడీ టీచర్, అరుంధతి - 9676986878
రాఘవేంద్ర కాలనీ-1, అంగన్‌వాడీ టీచర్, అరుణ - 7093438419
రాఘవేంద్ర కాలనీ-2, అంగన్‌వాడీ టీచర్, గోవిందమ్మ - 9292405890
సేవాలాల్‌నగర్- అంగన్‌వాడీ టీచర్, జ్యోతి - 9391206855
సేవాలాల్‌నగర్-2, అంగన్‌వాడీ టీచర్, సుమతి - 9182439417
టి.అంజయ్యనగర్, అంగన్‌వాడీ టీచర్, సంగీత - 8309058648

పర్వత్‌నగర్ సెక్టార్-

సూపర్ వైజర్, వి. అనిత - 8309613570
బబ్బుగూడ, అంగన్‌వాడీ టీచర్, సి. అనిత - 8374868041
బబ్బుగూడ-2, అంగన్‌వాడీ టీచర్, సునిత - 9392105317
హరినగర్, అంగన్‌వాడీ టీచర్, గాయత్రి - 8374953136
కేఎస్ నగర్-1, అంగన్‌వాడీ టీచర్, పావని - 9700834632
కేఎస్ నగర్-2, అంగన్‌వాడీ టీచర్, భారతి - 9866900662
కబీర్‌నగర్, అంగన్‌వాడీ టీచర్, లేరు
పండిట్ నెహ్రూనగర్, అంగన్‌వాడీ టీచర్, శారద - 8019555389
పాండురంగా నగర్, అంగన్‌వాడీ టీచర్, విష్ణు క్రాంతి - 7416366349
పర్వత్‌నగర్-1, అంగన్‌వాడీ టీచర్, అరుణ - 7729092510
పర్వత్‌నగర్-2, అంగన్‌వాడీ టీచర్, ఉషా - 9502860925
పర్వత్‌నగర్-3, అంగన్‌వాడీ టీచర్, రజిత - 9063425843
రాజీవ్‌గాంధీ నగర్-1, అంగన్‌వాడీ టీచర్, రేణుక - 9177839712
రాజీవ్‌గాంధీ నగర్-2, అంగన్‌వాడీ టీచర్, రేణుక - 6300259115
రాజీవ్‌గాంధీ నగర్-3, అంగన్‌వాడీ టీచర్, రమాదేవి - 9666675129
రామారావు నగర్-1, అంగన్‌వాడీ టీచర్, హేమలత - 8317640325
రామారావు నగర్-2, అంగన్‌వాడీ టీచర్, విజయకుమారి - 9014147578
రామారావు నగర్-3, అంగన్‌వాడీ టీచర్, మాధవి - 9949012943
రాణాప్రతాప్ నగర్, అంగన్‌వాడీ టీచర్, పద్మ - 9951986117
సఫ్దర్ నగర్, అంగన్‌వాడీ టీచర్, సారిక - 7893157795
శాస్త్రి నగర్, అంగన్‌వాడీ టీచర్, విక్టోరియా రాణి - 6303441045
తులసీనగర్, అంగన్‌వాడీ టీచర్, సౌజన్య- 7386999901

ఎర్రగడ్డ సెక్టార్

సూపర్ వైజర్, వై.శోభారాణి - 8332901428
అలన్‌కోట బావి, అంగన్‌వాడీ టీచర్, జి.సరిత - 9533358001
అల్లోయుద్దిన్ కోటి-1, అంగన్‌వాడీ టీచర్, లేరు
అల్లోయుద్దిన్ కోటి-2,అంగన్ వాడీ టీచర్, లేరు
బి.శంకర్‌లాల్ నగర్-1, అంగన్‌వాడీ టీచర్, డి.వసుమతి - 9908579639
బి.శంకర్‌లాల్ నగర్-2, అంగన్‌వాడీ టీచర్, వై.సునీత - 9676778269
బల్కంపేట-1, అంగన్‌వాడీ టీచర్, శోభ - 9032835021
బంజారా నగర్, అంగన్‌వాడీ టీచర్, కె.కవిత - 9182917541
సీపీ శివాజీనగర్- అంగన్‌వాడీ టీచర్, కె.శకుంతలాదేవి - 8897355853
ఫతేనగర్- అంగన్‌వాడీ టీచర్, స్రవంతి - 9502785733
గంగాభుషాణ్ బిల్డింగ్, అంగన్‌వాడీ టీచర్, కల్పనా మాతు - 9182924352
హరిజన బస్తీ, అంగన్‌వాడీ టీచర్, కె.సుగుణ - 7780208554
ఇందిరాగాంధీపురం, అంగన్‌వాడీ టీచర్, ఎస్.భవిత - 9390817380
ఇందిరాగాంధీపురం-2, అంగన్‌వాడీ టీచర్, లేరు
కబీర్ నగర్, అంగన్‌వాడీ టీచర్, గంపల్లి మహేష్ - 9182926068
ఎల్‌బీఎస్ నగర్, అంగన్‌వాడీ టీచర్, వి.శోభారాణి - 8374351684
నేతాజీ నగర్, అంగన్‌వాడీ టీచర్, జి.రేణుక - 8520815245
న్యూ సుల్తాన్ నగర్, అంగన్‌వాడీ టీచర్, జి.జ్యోతి - 9949586448
ఓల్డ్ సుల్తాన్ నగర్, అంగన్‌వాడీ టీచర్, లేరు
పిట్లల బస్తీ, అంగన్‌వాడీ టీచర్, సంధ్యారాణి - 9704159392
ప్రకాష్ నగర్, అంగన్‌వాడీ టీచర్, దోమ అనూష - 9963289144
ప్రేమ్‌నగర్-1, అంగన్‌వాడీ టీచర్, కె. నాగులమ్మ - 9959600741
ప్రేమ్‌నగర్-2, అంగన్‌వాడీ టీచర్, జి. సూర్యమణి - 6300092958
ప్రేమ్‌నగర్-3, అంగన్‌వాడీ టీచర్, లేరు
రాణాప్రతాప్ నగర్- అంగన్‌వాడీ టీచర్, ఎం.యమున - 9652386343
సంజయ్య నగర్-1, అంగన్‌వాడీ టీచర్, ఎ.లావణ్య - 9000120038
శివాజీ నగర్, అంగన్‌వాడీ టీచర్, ఎం.భారతి - 9182936578
శ్రీసాయినగర్, అంగన్‌వాడీ టీచర్, మెహబూబ్ - 9550770472
వైష్ణవి నగర్, అంగన్‌వాడీ టీచర్, షకీల - 9966984862
వైష్ణవి నగర్-2, అంగన్‌వాడీ టీచర్, ఎస్.చంద్రకళ - 9491079640

తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

హైదర్‌నగర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం మార్చినందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండలో కార్పొరేటర్ రోజాదేవి పార్టీ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ తల్లిని చూడగానే చేతులెత్తి ధండం పెట్టే విధంగా ఉండాలి కానీ.... ఇలా ఒక పేదరాలిగా చూపించడం రేవంత్‌రెడ్డి సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమన్నారు. తెలంగాణ ఉద్యమకారులు, సాహితీవేత్తలు, రచయితలు అందరూ వారి ఊహల్లో వారి కవిత్వాల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం ఉట్టిపడేలా చిత్రించిన రూపం, ఉద్యమం నుంచి పుట్టిన రూపం తెలంగాణ తల్లి అన్నారు. కేసీఆర్ సీఎం అయిన మొదటి రోజే కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని, కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని సకల మర్యాదలతో గాంధీ భవన్‌కు పంపడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, నాయకులు నిమ్మల సంతోష్‌రావు, మాచర్ల భద్రయ్య, పెద్దభాస్కరరావు, సతీష్‌రావు, రాములుగౌడ్, ఆంజనేయులు, జగదీష్‌గౌడ్, యశ్వంత్, వాసు, రవీంధ్రరావు, బాబు, కొండల్‌రావు, శేఖర్, రామారావు, ప్రవీణ్, కిరణ్, రాములు, రవి, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ రోజాదేవి, నాయకులు


తెలంగాణ తల్లి రూపు రేఖలు మార్చడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేఖిస్తోంది. ఈ నేపథ్యంలో మూసాపేట్ గూడ్‌షెడ్ రోడ్డులోని తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేసి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నిరసన తెలిపారు.
- కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి)

నేడు తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకాలు

హైదర్‌నగర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం, పంచామృతాలతో అభిషేకాలు చేయాలని ఎమ్మెల్యే కృష్ణారావు ఓ ప్రకటనలో పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని తీసివేసి బతుకమ్మలేని కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి నిరసనగా బుధవారం నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రతి డివిజన్‌లోని తెలంగాణ తల్లి విగ్రహనికి అభిషేకలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

చౌడేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు


బండి రమేష్, వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

హైదర్‌నగర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన చౌడేశ్వరి మాత ఆలయాన్ని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు మంగళవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వీరిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీ-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కూకట్‌పల్లి యాదవ సంఘం అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, మాజీ అధ్యక్షుడు గండి మల్లేష్ యాదవ్, నాయకులు మహేందర్ యాదవ్, రాజుయాదవ్, నర్సింహయాదవ్, పాండు యాదవ్, ప్రవీణ్‌యాదవ్, దుర్గయ్య యాదవ్, నవీన్‌యాదవ్, బాలేష్‌యాదవ్, శేఖర్‌యాదవ్ పాల్గొన్నారు.

మియాపూర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా


సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోనే మియాపూర్ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం ఆయన డివిజన్ పరిధిలోని బొల్లారం ప్రధాన రహదారి నుంచి బీకేఎన్‌క్లేవ్, రెడ్డికాలనీ, ప్రజాషెల్టర్ నుంచి మక్తమహబూబ్‌పేట గ్రామం వరకు నూతనంగా చేపడుతున్న సీసీరోడ్డు పనులను జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని ఈ లింకురోడ్డు పనులు చేయడం జరుగుతుందన్నారు. ఈ పనులు పూర్తయితే వాహనదారులు, కాలనీలవాసులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత సుఖవంతమైన రవాణా కోసం శాయశక్తుల కృషి చేస్తున్నామన్నారు. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతులకు పెద్దపీఠ వేస్తున్నామని, ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ సంతోష్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు నవీన్, అన్వర్, స్థానికులు మల్లికార్జున్‌రెడ్డి, కరీముల్లా పాల్గొన్నారు.

ట్రెంచ్ పనులు ప్రారంభం


రోడ్డుపై పారే నీటిని దారి మళ్లించేందుకు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

అల్లాపూర్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కొంత కాలంగా పర్వత్ నగర్ ఎగువ ప్రాంతం నుంచి వర్షపు నీరు, తాగునీటి సరఫరా అయ్యేటప్పుడు లీకేజీ కారణంగా తులసినగర్, గాయత్రీనగర్ వీధుల్లోకి వస్తున్నాయి. దీంతో స్థానికులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకురాగా స్పందించి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేశారు. అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం చొరవతో తులసినగర్ - గాయత్రీనగర్ మధ్య ఐరన్ గ్రిల్స్‌తో ట్రెంచి ఏర్పాటు చేసి, నీటిని రోడ్డుపై పారకుండా మ్యాన్‌హోల్‌లోనికి వెళ్లేలా చర్యలు చేపట్టారు. మంగళవారం ఆమె ట్రెంచి నిర్మాణ పనులను ప్రారంభించారు. ట్రెంచి నిర్మాణం పూర్తైతే ప్రయాణికులు, స్థానికులకు సమస్య తీరుతుందని కార్పొరేటర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ వినాయక రావు, జ్ఞానేశ్వర్,రమణ, సంజీవ్ పాల్గొన్నారు.

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు


ఎన్ఎస్ఎల్ మాల్ రోడ్డులో ఎక్స్‌కవేటర్‌తో ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలో ఫుట్‌పాత్ ఆక్రమణలను మంగళవారం జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు సంయుక్త ఆధ్వర్యంలో తొలగించారు. టెంపుల్ బస్టాపు నుంచి ఎన్ఎస్ఎల్ మాల్ వరకు నిత్యం రద్దీగా ఉంటోంది. అలాగే నెక్సస్ మాల్ నుంచి గోకుల్ ప్లాట్స్ చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు వెలువడడంతో ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా షెడ్లు, తోపుడు బండ్లను తొలగించారు. దీంతో ఆగ్రహించిన పలువురు మహిళలు అసలు ప్రభుత్వం పనిచేస్తుందా? సీఎం రేవంత్‌రెడ్డిపై నోటికి వచ్చినట్టు మాట్లాడారు. అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో తొలగించడం, మళ్లీ పెట్టుకోవడం సర్వసాధారణమైనందనే చెప్పొచ్చు. కానీ తొలగించిన దానికి కట్టుబడి ఉంటారా? మిమ్మల్ని ఎవరు పంపించారంటూ ఆగ్రహించారు. ఆయా మార్గాల్లో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపును ప్రజలు హర్షిస్తున్నారు. రాజకీయ నాయకుల అండదండలతో మళ్లీ ఫుట్‌పాత్‌లను ఆక్రమించకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంది.

ఆగివున్న బైక్‌ను ఢీకొట్టిన కారు

- బాలికకు గాయాలు

హైదర్‌నగర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఆగివున్న బైక్‌ను వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న బాలిక కిందపడగా తీవ్ర గాయలయ్యాయి. కేపీహెచ్‌బీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రగతీనగర్‌కు చెందిన మేడూరి అశోక్ చక్రవర్తి మంగళవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరువూరు నుంచి వస్తున్న తన భార్య, కుమార్తెను ఇంటికి తీసుకెళ్లేందుకు వచ్చాడు. జేఎన్‌యూటీ వద్ద ద్విచక్రవాహనంపై కుమార్తె స్వేచ్ఛను ఎక్కించి భార్యాభర్త బైక్ ఎక్కుతుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు వీరి బైక్‌ను ఢీ కొట్టింది. కిందపడిన స్వేచ్ఛకు తీవ్రగాయాలు కాగా హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. స్థానికులు కారు నడుపుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించగా మద్యం మత్తులో ఆక్సిడెంట్ చేసినట్టుగా పోలీసులు గుర్తించారు. అశోక్‌చక్రవర్తి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

చెత్త లారీ ఢీకొని వ్యక్తి మృతి


సుమన్ (ఫైల్)

కుషాయిగూడ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): చెత్తలారీ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, పాపాయ్యపేట తండాకు చెందిన బడావత్ సుమన్(35) ప్రైవేటు ఉద్యోగి. మంగళవారం చర్లపల్లి పారిశ్రామికవాడలో చక్రిపురం వైపునకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వెనక నుంచి వేగంగా వచ్చిన చెత్తలారీ ఢీకొట్టింది. బైక్‌పై నుంచి కిందపడిన సుమన్ తలకు, కుడిభుజానికి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు గాంధీ ఆస్పత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్టు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శేఖర్ తెలిపారు.

తండ్రి మందలించాడని.. ఇంటి నుంచి వెళ్లిపోయాడు


అభిషేక్

ఖైరతాబాద్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): తండ్రి మందలించడంతో అలిగిన ఓ బాలుడు ఇంటి నుంచి ఎటో వెళ్లిపోయాడు. ఖైరతాబాద్ ఎస్ఐ సందీప్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఖైరతాబాద్ లక్ష్మీనగర్ నివాసి అబ్రహం కుమారుడు అభిషేక్(14) స్థానిక నిశుల్క్ ప్రభాత్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. సోమవారం అభిషేక్ స్కూల్‌కు వెళ్లకుండా స్నేహితులతో కలిసి ఆడుకుంటుండగా తండ్రి గమనించి మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన బాలుడు రాత్రి 9గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. అంతటా వెతికినా, ప్రయోజనం లేకపోవడంతో తండ్రి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాలుడు నల్లగా ఉంటాడని, తెలుగు, హిందీ మాట్లాడతాడని, ఇంటి నుంచి వెళ్లేటప్పుడు తెల్లటి దుస్తులు ధరించాడని, ఆచూకీ తెలిసిన వారు ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లో లేదా.. ఫోన్ నెంబరు 87126 61534లో సంప్రదించాలని ఎస్ఐ సందీప్‌రెడ్డి కోరారు.

సీసీరోడ్డు పనులు పూర్తి చేయాలి


కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఈస్ట్‌సాయినగర్ వాసులు

హైదర్‌నగర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఈస్ట్ సాయినగర్ రోడ్డు నంబర్ 2లో పెండింగ్‌లో ఉన్న సీసీరోడ్డు పనులు పూర్తిచేయాలని కాలనీ వాసులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు మంగళవారం ఆయనను కలిసి సమస్యను వివరించారు. దీనికి స్పందించిన ఆయన త్వరలోనే కాలనీలో పర్యటించి రోడ్డును పరిశీలించడంతో పాటు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి రోడ్డు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శ్రీనివాస్, రాజుగౌడ్, శేఖర్, నరసయ్య, అరవింద్ జాగిర్దార్, సాయి, కొండలరావు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

చందానగర్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): అన్ని డివిజన్ల కంటే చందానగర్‌ను అభివృద్ధిలో ముందుంచేందుకు అహర్నిశ లూ పని చేస్తున్నామని కార్పొరేటర్ మంజులరెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని సురక్ష ఎన్‌క్లేవ్‌లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డును ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సీసీరోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, సకాలంలో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కాలనీలో పర్యటించి స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రవి, చౌదరి, హుస్సేన్, ఏఈ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

'నోటికి వచ్చినట్టు మాట్లాడడం సరికాదు'

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): రాజకీయంగా ఎవరినైనా విమర్శించడంలో తప్పులేదు.. కానీ వారి ఇళ్లలోని మహిళలు, పిల్లలను దూషించడం మంచి పద్ధతి కాదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ మేరకు మంగళవారం కేపీహెచ్‌బీలో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు సందర్భంగా ఓ మహిళ సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఆయన సతీమణిని కూడా దూషించడాన్ని ఎమ్మెల్యే అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాడుదాం నోటికి వచ్చినట్టు మాట్లాడేవారిని ఎట్టిపరిస్థితుల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రోత్సహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

మియాపూర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా


సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోనే మియాపూర్ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం ఆయన డివిజన్ పరిధిలోని బొల్లారం ప్రధాన రహదారి నుంచి టీకేఎన్‌క్లేవ్, రెడ్డికాలనీ, ప్రజాషెల్టర్ నుంచి మక్తమహబూబ్‌పేట గ్రామం వరకు నూతనంగా చేపడుతున్న సీసీరోడ్డు పనులను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని ఈ లింకురోడ్డు పనులు చేయడం జరుగుతుందన్నారు. ఈ పనులు పూర్తయితే వాహనదారులు, కాలనీలవాసులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత సుఖవంతమైన రవాణా కోసం శాయశక్తుల కృషి చేస్తున్నామన్నారు. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని, ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ సంతోష్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు నవీన్, అన్వర్, స్థానికులు మల్లికార్జున్‌రెడ్డి, కరీముల్లా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు పూర్తి చేయాలి


కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌కు
వినతి పత్రం అందజేస్తున్న ఈస్ట్‌సాయినగర్ వాసులు

హైదర్‌నగర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఈస్ట్ సాయినగర్ రోడ్డు నంబర్ 2లో పెండింగ్‌లో ఉన్న సీసీరోడ్డు పనులు పూర్తిచేయాలని కాలనీ వాసులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు మంగళవారం ఆయనను కలిసి సమస్యను వివరించారు. దీనికి స్పందించిన ఆయన త్వరలోనే కాలనీలో పర్యటించి రోడ్డును పరిశీలించడంతో పాటు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి రోడ్డు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శ్రీనివాస్, రాజుగౌడ్, శేఖర్, నరసయ్య, అరవింద్ జాగిర్దార్, సాయి, కొండలరావు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా సెంట్రల్ లైటింగ్

- ప్రమాదాల బారిన వాహనదారులు, పాదచారులు
- మరమ్మతులను పట్టించుకోని విద్యుత్‌శాఖ

మియాపూర్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కోట్ల రూపాయాలు వెచ్చించి ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ప్రధాన, అంతర్గత రహదారుల్లో ప్రయాణించే వారు అనేక ప్రాంతాల్లో ప్రమాదాలకు గురవుతున్నారు. రాయదుర్గం, మియాపూర్, హఫీజ్‌పేట, మదీనగూడ, హఫీజ్‌పేట, చందానగర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో వీధిదీపాలు వెలగడం లేదు. వంగిన విద్యుత్ స్తంభాలను కూడా విద్యుత్ సిబ్బంది తొలగించలేదు. మరమ్మతులు కూడా చేయకపోవడంతో రోడ్లపై రాత్రిళ్లు అంధాకారం నెలకొంటోంది. ప్రశాంత్‌నగర్ నుంచి జేపీఎన్ నగర్, మక్తామహబూబ్‌పేట అంతర్గత రహదారుల్లో ఇదే పరిస్థితి నెలకొంది. చందానగర్‌లోని పలు బస్తీలు, గచ్చిబౌలి, రాయదుర్గంలోని అంతర్గత రహదారుల్లో వీధి దీపాలు వెలగక పోవడంతో రాత్రిపూట నడిచివెళ్లే బాటసార్లు ప్రమాదాలకు గురవుతున్నారు. న్యూహఫీజ్‌పేటలోని సుభాష్‌చంద్రబోస్‌నగర్, ప్రేంనగర్, ఆదిత్యనగర్, సాయినగర్, యూత్‌కాలనీలో అనేకచోట్ల వీధిదీపాలు వెలగక అంధకారం నెలకొంది. దీంతో వాహనదారులు, బాటసార్లు రాత్రిపూట గుంతలు కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధిదీపాలు సక్రమంగా వెలిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

గ్రూప్- 4 అభ్యర్థులకు జేఎన్‌టీయూ షాక్

- రెండేళ్లదాకా వేరే ఉద్యోగాల దరఖాస్తుకు వీల్లేదన్న అధికారులు
- ఇతర శాఖల్లో లేని నిబంధనలు ఇక్కడ ఎలా! అంటున్న అభ్యర్థులు
- వర్సిటీలో మొత్తం 74 పోస్టులకు రిపోర్టు చేసింది 34 మందే..
- అంకిత భావంతో పనిచేయాలని సూచించిన ఇన్‌చార్జి వీసీ


గ్రూప్-4 అభ్యర్థులకు దిశానిర్దేశం చేస్తున్న వీసీ, రెక్టార్, రిజిస్ట్రార్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): టీజీపీఎస్సీ గ్రూప్- 4 ద్వారా ఎంపికై జేఎన్‌టీయూకు వచ్చిన ఉద్యోగులకు అధికారులు షాక్ ఇచ్చారు. యూనివర్సిటీ నిబంధనల ప్రకారం ఒకసారి జాయినింగ్ రిపోర్టు ఇచ్చిన అభ్యర్థులు మరో రెండేళ్ల వరకు ఏ ఇతర ఉద్యోగాలకు దరఖాస్తు చేసేందుకు వీల్లేదని స్పష్టం చేశారు. జాయినింగ్ రిపోర్టు ఇచ్చే సందర్భంగా అభ్యర్థుల నుంచి తీసుకునే డిక్లరేషన్‌లో 12వ పాయింట్‌గా అధికారులు ఈ నిబంధనను పొందుపరిచారు. ఈ నిబంధనతో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి ఉద్యోగ పరీక్షలకు హాజరు కావాలనుకుంటున్న అభ్యర్థుల ఆశలపై నీళ్లు చల్లినట్టయింది. దీంతో జాయినింగ్ రిపోర్టు ఇచ్చేందుకు యూనివర్సిటీకి వచ్చిన అభ్యర్థుల్లో సగానికి పైగా అభ్యర్థులు మరోమారు ఆలోచించుకొని వస్తామంటూ వెనుదిరిగారు. ఉద్యోగ నోటిఫికేషన్‌లో ఈ తరహా నిబంధనలు ఏవీ లేవని, ఒకవేళ ముందుగా తెలిసి ఉంటే జేఎన్‌టీయూను ఎంచుకునే వాళ్లం కాదని పలువురు అభ్యర్థులు వాపోయారు.

జేఎన్‌టీయూ అంటే హైదరాబాదే అనుకున్నం..

అలాగే, జేఎన్‌టీయూలో పోస్టింగ్ అంటే.. హైదరాబాద్‌లో అనుకున్నామని, వర్సిటీకి అనుబంధంగా ఉన్న కాలేజీలకు ఆప్షన్లు ఇవ్వమని అడిగేదాకా జిల్లాలకు పంపుతారని తెలియదని మరికొందరు అభ్యర్థులు గందరగోళానికి గురయ్యారు. మొత్తం 74 పోస్టుల్లో 40 పోస్టులు మాత్రమే హైదరాబాద్‌లో అని, మిగిలిన 34 పోస్టులు సుల్తాన్‌పూర్, మంథని, జగిత్యాల కాలేజీలో ఉన్నట్టు వర్సిటీ అధికారులు అభ్యర్థులకు తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ల రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి టీజీపీఎస్సీ రూల్స్, జేఎన్‌టీయూ నిబంధనలు వేర్వేరుగా ఉండడంతో అభ్యర్థులు గందరగోళానికి గురయ్యారు. వర్సిటీ అధికారులు చెప్పిన కొత్త నిబంధనలపై టీఎస్‌పీఎస్సీ అధికారులతో మాట్లాడతామని, ప్రభుత్వ శాఖల్లో మాదిరిగానే వర్సిటీ నిబంధనలను సవరించాలని కోరతామని పేర్కొన్నారు. జేఎన్‌టీయూలో మొత్తం 74 జూనియర్ అసిస్టెంట్ పోస్టులను నోటిఫికేషన్‌లో పేర్కొనగా, మంగళవారం వరకు కేవలం 34మందే జాయినింగ్ రిపోర్టు ఇచ్చినట్టు తెలిసింది.

అంకితభావంతో పనిచేయండి

జేఎన్‌టీయూలో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు అంకితభావంతో పనిచేయాలని వర్సిటీ ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ బాలకిష్టారెడ్డి సూచించారు. గ్రూప్4 ద్వారా ఎంపికై యూనివర్సిటీలో ఉద్యోగాలు దక్కించుకున్న అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మీతో పాటు నేను కూడా యూనివర్సిటీకి కొత్తగా వచ్చానని, ఎంతో కాలంగా పనిచేస్తున్న సీనియర్ అధికారులు మీకు మార్గనిర్దేశం చేస్తారని చెప్పారు. ఉన్నతాధికారులు సూచనల మేరకు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. సర్వీసు నిబంధనల ప్రకారం మీకు పదోన్నతులు లభిస్తాయని, ప్రతియేటా అప్రయిజల్ రిపోర్టు ద్వారా మీ పనితీరును సమీక్షిస్తామని చెప్పారు. గ్రూప్ - 4 అభ్యర్థులకు కౌన్సెలింగ్ కార్యక్రమంలో వీసీతో పాటు రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

- ఇన్‌చార్జి వీసీ

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు భోజనం వడ్డించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న మెను వివరాలను తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉండాలని, విద్యార్థులందరికీ భోజనం అందేలా చూడాలని సూచించారు. విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలతో కూడిన మంచి విద్యను అందించాలని, ఉత్తీర్ణత శాతం పెంచాలన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నతశిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరిగౌడ్, రవీందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో లింగంపల్లి ఆర్‌యూబీ ముంపు సమస్యకు పరిష్కారం

లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్‌యూబీ) వద్ద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా నాలా విస్తరణ, వరదనీటి కాల్వ పనులు నిర్వహిస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. రూ.4 కోట్లతో లింగంపల్లి ఆర్‌యూబీ వద్ద జరుగుతున్న పనులను ఆయన కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్, అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న వర్షం వచ్చినా ఆర్‌యూబీ కిందకు నీరు చేరి రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని, ఏళ్ల తరబడి ఈ సమస్య ఇలానే ఉన్నా ఎవరూ పట్టించుకోలేదన్నారు. ప్రజల ఇబ్బందులను తీర్చేందుకు ముంపు సమస్యపై సమగ్ర నివేదిక తయారు చేయించి ప్రజల సమస్యను దృష్టిలో ఉంచుకుని రూ.4 కోట్లతో నాలా విస్తరణ, వరదనీటి కాల్వ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ జీకేడీ ప్రసాద్, డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, నాయకులు యాదగిరి, రవీందర్‌యాదవ్ పాల్గొన్నారు.


వరదనీటి కాల్వ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

చెత్త లారీ ఢీకొని వ్యక్తి మృతి


సుమన్ (ఫైల్)

కుషాయిగూడ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): చెత్త లారీ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, పాపాయ్యపేట తండాకు చెందిన బడావత్ సుమన్(35) ప్రైవేటు ఉద్యోగి. మంగళవారం చర్లపల్లి పారిశ్రామికవాడలో చక్రిపురం వైపునకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వెనక నుంచి వేగంగా వచ్చిన చెత్త లారీ ఢీకొట్టింది. బైక్‌పై నుంచి కిందపడిన సుమన్ తలకు, కుడిభుజానికి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు గాంధీ ఆస్పత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్టు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శేఖర్ తెలిపారు.

ఆగివున్న బైక్‌ను ఢీకొట్టిన కారు

- బాలికకు గాయాలు

హైదర్‌నగర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఆగివున్న బైక్‌ను వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న బాలిక కిందపడగా తీవ్ర గాయలయ్యాయి. కేపీహెచ్‌బీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రగతీనగర్‌కు చెందిన మేడూరి అశోక్ చక్రవర్తి మంగళవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరువూరు నుంచి వస్తున్న తన భార్య, కుమార్తెను ఇంటికి తీసుకెళ్లేందుకు వచ్చాడు. జేఎన్‌యూటీ వద్ద ద్విచక్రవాహనంపై కుమార్తె స్వేచ్ఛను ఎక్కించి భార్యాభర్త బైక్ ఎక్కుతుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు వీరి బైక్‌ను ఢీ కొట్టింది. కిందపడిన స్వేచ్ఛకు తీవ్రగాయాలు కాగా హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. స్థానికులు కారు నడుపుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించగా మద్యం మత్తులో ఆక్సిడెంట్ చేసినట్టుగా పోలీసులు గుర్తించారు. అశోక్‌చక్రవర్తి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

తండ్రి మందలించాడని.. ఇంటి నుంచి వెళ్లిపోయాడు


అభిషేక్

ఖైరతాబాద్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): తండ్రి మందలించడంతో అలిగిన ఓ బాలుడు ఇంటి నుంచి ఎటో వెళ్లిపోయాడు. ఖైరతాబాద్ ఎస్ఐ సందీప్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఖైరతాబాద్ లక్ష్మీనగర్ నివాసి అబ్రహం కుమారుడు అభిషేక్(14) స్థానిక నిశుల్క్ ప్రభాత్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. సోమవారం అభిషేక్ స్కూల్‌కు వెళ్లకుండా స్నేహితులతో కలిసి ఆడుకుంటుండగా తండ్రి గమనించి మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన బాలుడు రాత్రి 9 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. అంతటా వెతికినా, ప్రయోజనం లేకపోవడంతో తండ్రి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాలుడు నల్లగా ఉంటాడని, తెలుగు, హిందీ మాట్లాడతాడని, ఇంటి నుంచి వెళ్లేటప్పుడు తెల్లటి దుస్తులు ధరించాడని, ఆచూకీ తెలిసిన వారు ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లో లేదా.. ఫోన్ నెంబరు8712661534లో సంప్రదించాలని ఎస్ఐ సందీప్‌రెడ్డి కోరారు.

ప్రభుత్వాలు మారితే తెలంగాణ తల్లి మారుతుందా?

- గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ సాయిబాబా


గచ్చిబౌలి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పార్టీ సీనియర్ నాయకులు, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, నాయకులు


తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ రోజాదేవి, నాయకులు

రాయదుర్గం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాలు మారితే తెలంగాణ తల్లిని మారుస్తారా? అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. ఈ నేల అస్తిత్వం, ఆత్మగౌరవంపై ఈ ప్రభుత్వం దాడిచేస్తోందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ అధిష్ఠానం పిలుపు మేరకు మంగళవారం గచ్చిబౌలి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం ఎవరికి కూడా శాశ్వతం కాదని తెలంగాణ తల్లి విగ్రహానికి బతుకమ్మను మాయం చేయడం తెలంగాణ అస్తిత్వంపై జరుగుతున్న దాడికి పరాకాష్ట అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నంరాజు, సతీష్‌ముదిరాజ్, రాజుముదిరాజ్, జగదీశ్, నారాయణ, శ్రీనివాస్, మధు, ఖాదర్ ఖాన్, తాహెర్, సయయద్ అజీమ్ పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

హైదర్‌నగర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహ రూపం మార్చినందుకు నిరసనగా ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండలో కార్పొరేటర్ రోజాదేవి పార్టీ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ ఉద్యమకారులు, సాహితీవేత్తలు, రచయితలు అందరూ వారి ఊహల్లో, కవిత్వాల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం ఉట్టిపడేలా చిత్రించిన రూపం, ఉద్యమం నుంచి పుట్టిన రూపం తెలంగాణ తల్లి అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, నాయకులు నిమ్మల సంతోష్‌రావు, మాచర్ల భద్రయ్య, పెద్దభాస్కరరావు, సతీష్‌రావు, రాములుగౌడ్, ఆంజనేయులు, జగదీష్‌గౌడ్, యశ్వంత్, వాసు, రవీంద్రరావు, బాబు, కొండల్‌రావు, శేఖర్, రామారావు, ప్రవీణ్, కిరణ్, రాములు, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు


ఎస్ఎస్ఎల్ మాల్ రోడ్డులో ఎక్స్‌కవేటర్‌తో ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలో ఫుట్‌పాత్ ఆక్రమణలను మంగళవారం జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు సంయుక్త ఆధ్వర్యంలో తొలగించారు. టెంపుల్ బస్టాపు నుంచి ఎస్ఎస్ఎల్ మాల్ వరకు నిత్యం రద్దీగా ఉంటోంది. అలాగే నెక్సస్ మాల్ నుంచి గోకుల్ ప్లాట్స్ చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు వెలువడడంతో ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా షెడ్లు, తోపుడు బండ్లను తొలగించారు. దీంతో ఆగ్రహించిన పలువురు మహిళలు అసలు ప్రభుత్వం పనిచేస్తుందా? సీఎం రేవంత్‌రెడ్డిపై నోటికి వచ్చినట్టు మాట్లాడారు. అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో తొలగించడం, మళ్లీ పెట్టుకోవడం సర్వసాధారణమైనందనే చెప్పొచ్చు. కానీ తొలగించిన దానికి కట్టుబడి ఉంటారా? మిమ్మల్ని ఎవరు పంపించారంటూ ఆగ్రహించారు. ఆయా మార్గాల్లో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపును ప్రజలు హర్షిస్తున్నారు. రాజకీయ నాయకుల అండదండలతో మళ్లీ ఫుట్‌పాత్‌లను ఆక్రమించకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంది.





సదస్సులో పాల్గొన్న విద్యార్థులు, మానవహక్కులపై ప్రసంగిస్తున్న ఆచార్య నాగేశ్వరరావు

హక్కుల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వాలదే

ఖేల్‌కాలనీ, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగపు ఆచార్యులు నాగేశ్వరరావు అన్నారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో పౌర రాజకీయ హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఒడంబడికలపై అవగాహన కల్పించడానికి ఏటా డిసెంబరు 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. హక్కులు రెండు విధాలుగా ఉంటాయని, జన్మతహ లభించేవి ఒకటైతే, మరొకటి రాజ్యాంగపరంగా లభించే హక్కు అని వివరించారు. పరువు హత్యలు, జాతి వివక్ష హత్యలు, అత్యాచార ఘటనలోబాధితులు హక్కులను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.కవిత, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అభిజిత్, అధ్యాపకులు సత్యప్రకాష్, ప్రజ్వల, జ్యోతిర్మయి, అసోసియేషన్ ప్రతినిధులు జనార్ధన్, శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

చందానగర్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): అన్ని డివిజన్ల కంటే చందానగర్‌ను అభివృద్ధిలో ముందుంచేందుకు అహర్నిశలూ పని చేస్తున్నామని కార్పొరేటర్ మంజులరెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని సురక్ష ఎన్‌క్లేవ్‌లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డును ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సీసీరోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, సకాలంలో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కాలనీలో పర్యటించి స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రవి, చౌదరి, హుస్సేన్, ఏఈ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


చందానగర్ సురక్ష ఎన్‌క్లేవ్‌లో రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మంజులరెడ్డి

చెరువు సుందరీకరణను పూర్తిచేయాలి

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మన్నేపల్లి సాంబశివరావు


మన్నేపల్లి సాంబశివరావు

మియాపూర్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కోట్లు వెచ్చించి సంవత్సరాలు గడుస్తున్నా మియాపూర్ ప్రాంతంలో ఉన్న పటేల్‌చెరువు సుందరీకరణ పనులు ముందుకు సాగడం లేదు. దీంతో చెరువులోకి డ్రైనేజీ మురునీరు చేరుతోంది. చెత్తతో కళాహీనంగా మారింది. చుట్టు పక్కల ఉన్న అనేక గేటెడ్ కమ్యూనిటీలకు సంబంధించిన బోర్లు ఎండిపోవడంతో నీరు రాక ఇబ్బందులు పడుతున్నారు. చెరువు సుందరీకరణ పేరుతో ఏళ్ల తరబడి చెరువును ఎండగట్టడంతోనే ఈ పరిస్థితి దాపురించిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మన్నేపల్లి సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా చెరువు వద్ద ఎస్‌టీపీ ప్లాంట్ నిర్మాణం పూర్తైన ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు చెరువు సుందరీకరణ పనులను పూర్తిచేయాలని కోరారు.

సీజ్ చేసినా ఆగని అక్రమ నిర్మాణాలు

● బయట పరదా.. లోపల పనులు ● పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు

గాజులరామారం, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): మహదేవపురం కాలనీలో అక్రమ భవన నిర్మాణాలకు అడ్డూ అదుపులేకుండాపోతోంది. అధికారులు బిల్డింగ్‌లను సీజ్ చేసిన వారం రోజుల్లోపే మళ్లీ నిర్మాణ పనులు మొదలుపెడుతున్నారు. భవన యజమానుల నుంచి అధికారులు స్లాబ్‌కొక ధర చొప్పున డబ్బులు దండుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహదేవపురం సీ-బ్లాక్, డీ-బ్లాక్‌లలో ఈ అక్రమ అంతస్తుల నిర్మాణాలకు అధికారులే ఆద్యం పోస్తున్నారని స్థానికులు తెలుపుతున్నారు. పత్రికల్లో వచ్చిన కథనాలతో తూతూ మంత్రంగా స్పందిస్తూ భవనాలను సీజ్ చేస్తున్నారు. ఆ తర్వాత యజమానులతో బేరసారాలు సాగించి అభయమిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు భవనానికి అదనపు అంతస్తులు నిర్మిస్తే నోటీసులు ఇవ్వడమే మా పని కూల్చివేయడం మా పని కాదని చేతులు దులుపుకుంటున్నారు. దీంతో భవన నిర్మాణ యజమానులు యదేచ్ఛగా జీ+2 అనుమతులు తీసుకుని జీ+5 వరకు నిర్మిస్తున్నా చోద్యం చూస్తున్నారని అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ముందుగా టౌన్ ప్లానింగ్ సిబ్బంది కాలనీలలో ఎక్కడెక్కడ నూతన నిర్మాణాలు చేపడుతున్నారో రెక్కీ నిర్వహించి నిర్మాణాలు చేపడుతున్న యజమానులకు ఏ అధికారిని కలిస్తే పని సులువుగా అవుతుందో సలహాలు, సూచనలిస్తూ వారే ముందుండి నడిపిస్తున్నారనే వార్తలు గుప్పుమంటున్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేస్తే అధికారులతో నోటీసులు ఇప్పిస్తాం, అటు తర్వాత వారిని మేనేజ్ చేసి మీరు యదేచ్ఛగా కట్టుకోవచ్చని అభయమిస్తున్నారు. దీనివల్ల రాబోయే రోజుల్లో కాలనీలో డ్రైనేజీ, తాగునీటి సమస్య మొదలువుతుందని మహదేవపురం కాలనీ వాసులు తెలుపుతున్నారు. కాలనీ వాసులే గతంలో అక్రమ నిర్మాణాలపై అధికారులకు ఫిర్యాదు చేశారంటే ఈ దందా కొనసాగుతుందో అర్థమవుతోంది.


మహదేవపురం డీ-బ్లాక్‌లో సీజ్ చేసిన భవనంలో జరుగుతున్న పనులు



సీజ్ చేసిన బోర్డు

మహదేవపురం సీ-బ్లాక్, డీ-బ్లాక్‌లలో కొన్ని భవనాలను టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారు. సీజ్ చేసిన తెల్లారే యజమాని భవనానికి అంటించిన బోర్డును తీసేసి తనపని తాను సాఫీగా చేసుకుంటూ, భవనానికి సున్నం కూడా వేయించాడు.

మహదేవపురం చౌరస్తాకు సమీపంలో ఉన్న భవనాన్ని సీజ్ చేశారు. కానీ బయట సీజ్ బోర్డు అలాగే కన్పిస్తున్నా లోపల మాత్రం మేస్త్రీలు నిర్మాణ పనులను సాఫీగా చేసుకుంటున్నారు. అలాగే సీ బ్లాక్‌లో విచ్చలవిడిగా 4 నుంచి 8 వరకు జీ+2 అనుమతులు తీసుకుని జీ+4, జీ+5 వరకు నిర్మిస్తున్నారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఎదురుగా ఉన్న భవనం ఎటువంటి సెట్‌బ్యాక్ లేకుండా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా వెలుస్తున్న భవనాలను అరికట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.


చౌరస్తాలో అధికారులు సీజ్ చేసిన భవనం లోపల జరుగుతున్న పనులు

చర్యలు తీసుకుంటాం

మహదేవపురంలో సీజ్ చేసిన భవనాల్లో పనులు జరిగితే యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, కేసులను నమోదు చేస్తామన్నారు. భవన యజమానులు ఎంతవరకు అనుమతులు తీసుకున్నారో, దాని ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలి.

\- మల్లారెడ్డి, డిప్యూటీ కమిషనర్



నివాస ప్రాంతాల్లో పరిశ్రమలు

● రోడ్డుపైనే కెమికల్ వ్యర్థాలు ● అక్రమంగా షెడ్‌ల నిర్మాణం
● పట్టించుకోని జీహెచ్‌ఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారులు

జీడిమెట్ల, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్ వెంకట్రాదినగర్‌లో నివాసాల మధ్య అక్రమంగా నడుస్తున్న పరిశ్రమలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జీడిమెట్ల ఫాక్స్‌సాగర్ కిందభాగంలో ఉన్న ఈ కాలనీలో నివాసాల కోసం గత పది సంవత్సరాల క్రితం ప్లాట్లు చేసి విక్రయించారు. మంచి వాతావరణంలో ఇళ్లు నిర్మించుకోవచ్చునని కొనుగోలు చేసిన నివాసితులకు నేడు నిరాశ ఎదురవుతోంది. కొందరు నివాస ప్రాంతాల్లో కెమికల్ గోదాంలు, ప్రమాదకరమైన పరిశ్రమలు నిర్వహిస్తున్నారు. దీంతో నిత్యం పరిశ్రమల నుంచి వచ్చే రణగొణ ధ్వనులు, విషవాయువులు, కెమికల్ దుర్వాసనలు, కెమికల్ జలాలతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

నివాస ప్రాంతాల్లో ఉన్న అక్రమ పరిశ్రమలను తరలించాలని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కుత్బుల్లాపూర్ సర్కిల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదు. ఇటీవల ఓ పరిశ్రమ రాత్రివేళ రోడ్డుపైనే కెమికల్ వ్యర్థాలను వదలడంతో స్థానికులు బెంబేలెత్తిపోయారు. ఈ ప్రాంతంలో అక్రమంగా షెడ్‌లు నిర్మించి కంపెనీలు నిర్వహిస్తుంటే జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారులు డబ్బులు తీసుకుని అక్రమంగా అనుమతులు జారీ చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు వెంకటాద్రి నగర్‌లో విచ్చలవిడిగా సాగుతున్న అక్రమ పరిశ్రమలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.


నివాస ప్రాంతాల్లో పరిశ్రమలు


అక్రమంగా నడుస్తున్న కెమికల్ గోదాం

ఇబ్బందులు పడుతున్నాం



అక్రమంగా నడుస్తున్న పరిశ్రమలతో తీవ్రంగా పడుతున్నాం. గతంలో అనేక మార్లు జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదుచేసినా వారు పట్టించుకోవడం లేదు. అదేవిధంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు , పోలీసులు, ఇతర అధికారులు మాగోడు విని తక్షణమే అక్రమంగా నిర్వహిస్తున్న పరిశ్రమలను తొలగించాలి.

\- జ్యోతి, స్థానికురాలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


పారిశుధ్య సిబ్బందితో చెత్తను తొలగిస్తున్న డీసీ నర్సింహ

నవోదయనగర్‌లో చెత్త తొలగింపు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని నవోదయనగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని మంగళవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నర్సింహ స్పందించారు.

ఉదయం పారిశుధ్య సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పేరుకుపోయిన చెత్తను తొలగించారు. మురుగునీరు నిలువకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన ఆంధ్రజ్యోతి పత్రికకు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కొలన్ హన్మంత్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న ప్రజలు

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంగా మారిందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్, బతుకమ్మ బస్తీకి చెందిన ప్రణవ్ అనారోగ్యంతో బాధపడుతూ ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని బాధిత కుటుంబ సభ్యులు ఆయనకు దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 2లక్షల 10వేలను మంజూరు చేయించారు. మంజూరైన ఫండ్ పత్రాన్ని జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎన్‌క్లేవ్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు.

ఎండిపోయిన చెట్లతో పొంచి ఉన్న ప్రమాదం

కుత్బుల్లాపూర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం నుంచి చింతల్‌కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఎండిపోయిన చెట్లు ప్రమాదంగా మారాయి. సర్కిల్ గ్రౌండ్ హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఎదురుగా రెండు భారీ చెట్లు ఇటీవల ఎండిపోయాయి. రహదారి పక్కనే ఉండటంతో గాలులు వీచినప్పుడు కూలి వాహనదారులపై పడిపోయే అవకాశముంది. ప్రమాదం జరుగకముందే సంబంధిత అధికారులు స్పందించి ఎండిన చెట్లను తొలగించాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.


రోడ్డు పక్కన ఎండిపోయి కూలడానికి సిద్ధంగా ఉన్న భారీ చెట్టు

గ్రూప్-4 అభ్యర్థులకు జేఎన్‌టీయూ షాక్

● రెండేళ్లదాకా వేరే ఉద్యోగాల దరఖాస్తుకు వీల్లేదన్న అధికారులు


గ్రూప్-4 అభ్యర్థులకు దిశానిర్దేశం చేస్తున్న వీసీ, రెక్టార్, రిజిస్ట్రార్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): టీజీపీఎస్సీ గ్రూప్- 4 ద్వారా ఎంపికై జేఎన్‌టీయూకు వచ్చిన ఉద్యోగులకు అధికారులు షాక్ ఇచ్చారు. యూనివర్సిటీ నిబంధనల ప్రకారం ఒకసారి జాయినింగ్ రిపోర్టు ఇచ్చిన అభ్యర్థులు మరో రెండేళ్ల వరకు ఏ ఇతర ఉద్యోగాలకు దరఖాస్తు చేసేందుకు వీల్లేదని స్పష్టం చేశారు. జాయినింగ్ రిపోర్టు ఇచ్చే సందర్భంగా అభ్యర్థుల నుంచి తీసుకునే డిక్లరేషన్‌లో 12వ పాయింట్‌గా అధికారులు ఈ నిబంధనను పొందుపరిచారు. ఈ నిబంధనతో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి ఉద్యోగ పరీక్షలకు హాజరు కావాలనుకుంటున్న అభ్యర్థుల ఆశలపై నీళ్లు చల్లినట్టయింది. దీంతో జాయినింగ్ రిపోర్టు ఇచ్చేందుకు యూనివర్సిటీకి వచ్చిన అభ్యర్థుల్లో సగానికి పైగా అభ్యర్థులు మరోమారు ఆలోచించుకొని వస్తామంటూ వెనుదిరిగారు. ఉద్యోగ నోటిఫికేషన్‌లో ఈ తరహా నిబంధనలు ఏవీ లేవని, ఒకవేళ ముందుగా తెలిసి ఉంటే జేఎన్‌టీయూను ఎంచుకునే వాళ్లం కాదని పలువురు అభ్యర్థులు వాపోయారు.

జేఎన్‌టీయూ అంటే హైదరాబాదే అనుకున్నం..

అలాగే, జేఎన్‌టీయూలో పోస్టింగ్ అంటే.. హైదరాబాద్‌లో అనుకున్నామని, వర్సిటీకి అనుబంధంగా ఉన్న కాలేజీలకు ఆప్షన్లు ఇవ్వమని అడిగేదాకా జిల్లాలకు పంపుతారని తెలియదని మరికొందరు అభ్యర్థులు గందరగోళానికి గురయ్యారు. మొత్తం 74 పోస్టుల్లో 40 పోస్టులు మాత్రమే హైదరాబాద్‌లో అని, మిగిలిన 34 పోస్టులు సుల్తాన్‌పూర్, మంథని, జగిత్యాల కాలేజీలో ఉన్నట్టు వర్సిటీ అధికారులు అభ్యర్థులకు తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ల రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి టీజీపీఎస్సీ రూల్స్, జేఎన్‌టీయూ నిబంధనలు వేర్వేరు గా ఉండడంతో అభ్యర్థులు గందరగోళానికి గురయ్యారు. వర్సిటీ అధికారులు చెప్పిన కొత్త నిబంధనలపై టీఎస్‌పీఎస్సీ అధికారులతో మాట్లాడతామని, ప్రభుత్వశాఖల్లో మాదిరిగానే వర్సిటీ నిబంధనలను సవరించాలని కోరతామని పేర్కొన్నారు. జేఎన్‌టీయూలో మొత్తం 74 జూనియర్ అసిస్టెంట్ పోస్టులను నోటిఫికేషన్‌లో పేర్కొనగా, మంగళవారం వరకు కేవలం 34మందే జాయినింగ్ రిపోర్టు ఇచ్చినట్టు తెలిసింది.

అంకితభావంతో పనిచేయండి

జేఎన్‌టీయూలో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థు లు అంకితభావంతో పనిచేయాలని వర్సిటీ ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ బాలకిష్టారెడ్డి సూచించారు. గ్రూప్4 ద్వారా ఎంపికై యూనివర్సిటీలో ఉద్యోగాలు దక్కించుకున్న అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మీతో పాటు నేను కూడా యూనివర్సిటీకి కొత్తగా వచ్చానని, ఎంతో కాలంగా పనిచేస్తున్న సీనియర్ అధికారులు మీకు మార్గనిర్దేశం చేస్తారని చెప్పారు. ఉన్నతాధికారులు సూచనల మేరకు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. సర్వీసు నిబంధనల ప్రకారం మీకు పదోన్నతులు లభిస్తాయని, ప్రతియేటా అప్రయిజల్ రిపోర్టు ద్వారా మీ పనితీరును సమీక్షిస్తామని చెప్పారు. గ్రూప్ - 4 అభ్యర్థులకు కౌన్సెలింగ్ కార్యక్రమంలో వీసీతో పాటు రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

\- ఇన్‌చార్జి వీసీ

సీసీరోడ్డు పనులు పూర్తిచేయాలి

హైదర్‌నగర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఈస్ట్ సాయినగర్ రోడ్డు నంబర్ 2లో పెండింగ్‌లో ఉన్న సీసీరోడ్డు పనులు పూర్తి చేయాలని కాలనీ వాసులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. మంగళవారం ఆయనను కలిసి సమస్యను వివరించారు. దీనికి స్పందించిన ఆయన త్వరలోనే కాలనీలో పర్యటించి రోడ్డును పరిశీలించడంతో పాటు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి రోడ్డు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శ్రీనివాస్, రాజుగౌడ్, శేఖర్, నరసయ్య, అరవింద్ జాగిర్దార్, సాయి, కొండలరావు పాల్గొన్నారు.

ఆగివున్న బైక్‌ను ఢీకొట్టిన కారు.. బాలికకు గాయాలు

హైదర్‌నగర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఆగివున్న బైక్‌ను వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న బాలిక కిందపడగా తీవ్ర గాయలయ్యాయి. కేపీహెచ్‌బీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రగతీనగర్‌కు చెందిన మేడూరి అశోక్ చక్రవర్తి మంగళవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరువూరు నుంచి వస్తున్న తన భార్య, కుమార్తెను ఇంటికి తీసుకెళ్లేందుకు వచ్చాడు. జేఎన్‌యూటీ వద్ద ద్విచక్రవాహనంపై కుమార్తె స్వేచ్ఛను ఎక్కించి భార్యాభర్త బైక్ ఎక్కుతుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు వీరి బైక్‌ను ఢీ కొట్టింది. కిందపడిన స్వేచ్ఛకు తీవ్రగాయాలు కాగా హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. స్థానికులు కారు నడుపుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించగా మద్యం మత్తులో ఆక్సిడెంట్ చేసినట్టుగా పోలీసులు గుర్తించారు. అశోక్ చక్రవర్తి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

సైద్ధాంతిక అవగాహన కలిగి ఉండాలి

జీడిమెట్ల, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): సమాజంలో వస్తున్న మార్పులను సైద్ధాంతికంగా ఆలోచన చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ.యూసుఫ్ అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రాజకీయ సైద్ధాంతిక శిక్షణ తరగతులు షాపూర్‌నగర్ పొట్లూరి నాగేశ్వరరావు భవన్ ఏఐటీయూసీ కార్యాలయంలో కార్మిక నాయకులకు నిర్వహించారు. ఈ సందర్భంగా యూసుఫ్ మాట్లాడుతూ ఏ దేశంలోనైనా కార్మికులే ఆ దేశాల ఉత్పత్తిని పెంచి అభివృద్ధికి మూలకారకులు అవుతున్నారని అన్నారు. కానీ కార్మికులు మాత్రం ఆ ఫలితాలు అనుభవించడం లేదని, పెట్టుబడిదారులు అనుభవిస్తున్నారన్నారు. కార్మికులు రాజకీయ సైద్ధాంతిక అవగాహన కలిగి ఉంటేనే తగిన ఫలితం వస్తుందన్నారు. ఈ సందర్భంగా ఇటీవల మరణించిన సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్, ఖమ్మం కార్యదర్శి పోటు ప్రసాద్ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు స్వామి, సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి ఉమామహేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రవి చంద్ర, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, కృష్ణమూర్తి, హరినాథ్, సామెల్, దుర్గయ్య, ప్రవీణ్, భాస్కర్, నీలిమ, మహేందర్, సాయిలు పాల్గొన్నారు



బాలమల్లేష్‌కు నివాళులర్పిస్తున్న యూసుఫ్, నాయకులు


కొలన్ హన్మంత్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న ప్రజలు

అభివృద్దే లక్ష్యంగా పని చేస్తా : కొలన్ హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనను ప్రజలు కలిసి పలు సమస్యలను వివరించారు. అనంతరం కొలన్ పలు శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా బస్తీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లి ఆంజనేయులు, యాదగిరి, మానేయ్య, బిక్షపతి, బ్రహ్మచారి, మధు పాల్గొన్నారు.

డబ్బాల్లోని చెత్తను తొలగించాలి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): సుచిత్రా చౌరస్తా నుంచి కుత్బుల్లాపూర్ చౌరస్తా వరకు రహదారి వెంట ఏర్పాటు చేసిన చెత్త డబ్బాలు నిండిపోయాయి.

అందులోని చెత్త కింద పడిపోవడమే కాకుండా, గాలి వచ్చినప్పుడు డబ్బాల్లోని చెత్త అటుగా వెళ్లే పాదచారులు, వాహనదారులపై పడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి, రహదారుల వద్ద ఏర్పాటు చేసిన చెత్తడబ్బాల నుంచి చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.


చెత్తతో నిండిపోయిన చెత్త డబ్బాలు, కింద పడిపోయిన చెత్త


విద్యార్థులకు కంటి వైద్యపరీక్షలు చేయిస్తున్న చింతల మల్లేశం

విద్యార్థులకు ఉచిత కంటి వైద్యశిబిరం

కుత్బుల్లాపూర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ వెంకటేశ్వరనగర్‌లోని సత్‌జ్ఞాన్ హైస్కూల్‌లో 1500 మంది విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మీర్‌పేట్ చారిటబుల్ ట్రస్ట్ ఎమ్మెస్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ మంగళవారం శిబిరాన్ని నిర్వహించింది. శిబిరాన్ని ప్రారంభించిన స్కూల్ చైర్మన్ చింతల మల్లేశ్ యాదవ్ మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్న మాటను దృష్టిలో పెట్టుకుని అందరూ కళ్లను పరిరక్షించుకోవాలన్నారు. చిన్నతనంలోనే ఫోన్లు, టీవీలు ఎక్కువగా చూడటం వల్ల కంటిచూపు మందగిస్తుందన్నారు. ఇలాంటి సమస్యలు రాకముందే జాగ్రత్త పడేలా తల్లిదండ్రులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.శాలిని, డా.శ్రావణి, నెందర్, లయన్ నారాయణరావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పేట్‌బషీరాబాద్‌లో మహిళ అదృశ్యం

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి):పేట్‌బషీరాబాద్ ప్రాంతంలోని ధన్వశ్రీ హోమ్స్‌లో నివాసముంటున్న జెల్లా అనుషా (38), సత్యానందకుమార్‌లు భార్యాభర్తలు. ఈ నెల 8న సాయంత్రం 5.15 నిమిషాలకు సమీపంలోని రత్నదీప్ సూపర్ మార్కెట్‌కు ఆమె వెళ్లింది. తిరిగి ఇంటికి రాకపోవడతో కుటుంబ సభ్యులు అన్నిచోట్ల వెతికి ఫలితం లేకపోవడంతో పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



క్షీరాభిషేకం

మాజీమంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు గాజులరామారం డివిజన్‌లోని బాలయ్యబస్తీలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు.

\- గాజులరామారం(ఆంధ్రజ్యోతి)



వినతిపత్రం అందజేత

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ సభ్యులు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ కమిషనర్, చైర్మన్ విశ్రాంతి హైకోర్టు జడ్జి శమీ అత్తర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, రాసమల్ల యాదగిరి పాల్గొన్నారు.

\- దుండిగల్(ఆంధ్రజ్యోతి)



క్యాలెండర్ ఆవిష్కరణ

షాపూర్‌నగర్‌లోని ఎస్ఎస్‌కె పట్కర్ ఖాత్రిసంఘం సభ్యులు 2025 నూతన క్యాలెండర్‌ను బీజేపీ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

\- పేట్‌బషీరాబాద్ (ఆంధ్రజ్యోతి)

క్రిస్మస్ షాపింగ్ సందడి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో క్రిస్మస్ సందడి మొదలైంది. ఎక్కడ చూసిన క్రిస్టియన్ సోదరులు పండుగ సందర్భంగా క్రిస్మస్ ట్రీ, స్టార్స్, విద్యుత్ బల్బులు, కొత్త దుస్తులు కొనుగోలు చేసేందుకు షాపుల వద్ద క్యూ కడుతున్నారు. దీంతో నియోజకవర్గంలోని షాపింగ్ మాల్స్ జనంతో కిటకిటలాడుతున్నాయి.

\- షాపూర్‌నగర్(ఆంధ్రజ్యోతి)


గాజులరామారం రోడ్డులో ఓ షాపు వద్ద అమ్మకానికి సిద్ధంగా ఉంచిన స్టార్స్